# కోలాహలంగా చేరికలు..



కాంగ్రెస్ నుంచి తెదేపాలో చేరిన కార్యకర్తలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: టెక్కలి ఉప ఎన్నికల్లో భాగంగా పలువురు నాయకులు, కార్యకర్తలు శనివారం పార్టీలు మారడంతో సందడి వాతావరణం నెలకొంది. తెదేపా అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు నేతలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన నీటి సంఘ డైరెక్టర్ పైల వెంకటి, తమ్మినేని అప్పయ్య, దుంపల రామ్మూర్తి, హనుమంతు శ్రీరామ్మూర్తి, పైల మోహనరావు, కిల్లి దుర్గారావు, రేగులపాడు దుర్గారావు, సనపల గురువులు, గుగ్గిలి లక్ష్మణరావులు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తెదేపాతో సాధ్యమవుతుందని, అందుకే ఆ పార్టీలో చేరుతున్నట్లు అభిప్రాయం వ్యక్తంజేశారు.

## ప్రజారాజ్యంలోకి..

ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన సనపల అప్పన్నతో పాటు పలువురు స్థానిక ప్రరాపా కార్యాలయంలో శనివారం సినీ నటుడు పృథ్వీరాజు సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం వాంగ్రాడ, గట్లపాడు, చిన్నబమ్మిడి, పెద్దబమ్మిడి, నిమ్మాడ, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో ప్రరాపా అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ గెలుపు కోరుతూ పృథ్వీరాజ్ పర్యటించారు. ఆయన వెంట చింతాడ ధర్మారావు, డాక్టర్ జనార్దనరావు, జీరు రామారావు, బొంతల అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.